




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం 9 జూలై 2025


## మైనార్టీ గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

**: విద్యా బోధన, వసతి, పరిశుభ్రత, ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్ పి.ప్రావీణ్య**



కంది సూర్య మేజర్ న్యూస్: జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మంగళవారం కంది మండలంలోని మైనార్టీ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థుల వసతులు, ఆహార నాణ్యత, పరిశుభ్రత, విద్యాబోధన అంశాలపై సమగ్రంగా పరిశీలించారు.కలెక్టర్ ముందుగా హాస్టల్ గదులను, మెనూ బోర్డు, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. భోజనం చేస్తున్న విద్యార్థులతో ముచ్చటిస్తూ, "ఆహారం రుచి ఎలా ఉంది?", "సమయానికి భోజనం అందుతుందా?", "మెనూ ప్రకారం భోజనం ఇస్తున్నారా?" అంటూ వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. తర్వాత తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థుల వద్ద పాఠ్యపుస్తకాలు, నోట్ బుకులు అందుతున్నాయా అన్న విషయాన్ని పరిశీలించారు. విద్యా బోధన పద్ధతులపై విద్యార్థుల అభిప్రాయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ... "విద్యార్థు లకు సులభంగా అర్థమయ్యేలా బోధన ఉపకరణాలను ఉపయోగించి సృజనాత్మకతను పెంపొందించాలి" అని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల ఆరోగ్యంపై తగిన శ్రద్ధ తీసుకోవాలని, ప్రాంగణం శుభ్రంగా ఉండేలా చూడాలని, అవసరమైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. "ప్రభుత్వం అందిస్తున్న వసతులు విద్యార్థులకు పూర్తిగా చేరేలా చూసేందుకు అధికారులు బాధ్యత వహించాలి. సామాన్య కుటుంబాల పిల్లలకు అత్యుత్తమ విద్య అందించడమే గురుకులాల లక్ష్యం" అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి దేవుజ్, గురుకుల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు ఉన్నారు.



## అకస్మిక తనిఖీ చేసిన జడ్జి

**- భరోసా కేంద్ర సేవలపై పరిశీలన**



సంగారెడ్డి:మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని భరోసా కేంద్రాన్ని మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి సౌజన్య గారు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా కేంద్రంలోని రికార్డులు, బాధిత మహిళలకు అందిస్తున్న సేవలపై ఆమె సమగ్రంగా సమాచారం తీసుకున్నారు. మహిళలతో స్వయంగా మాట్లాడి, వారికి అందుతున్న న్యాయ సహాయంపై అభిప్రాయాలు గౌరవంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ, "బాధిత మహిళలకు ఉచితంగా న్యాయసహాయం, మార్గదర్శకత అందించడమే ఈ కేంద్ర లక్ష్యంగా పని చేస్తోంది" అని చెప్పారు. తనిఖీ కార్యక్రమంలో భరోసా కేంద్ర సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్శనతో భరోసా కేంద్ర సేవలు మరింత మెరుగయ్యే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## విద్యార్థుల కోసం కావలసిన వసతులన్నీ ఏర్పాటు చేస్తా ఎమ్మెల్యే

◆ గ్రంథాలయ భవనము మొదటి అంతస్తు మరియు ప్రహరీ గోడ నిర్మాణ శంకుస్థాపన









◆ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి : రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ రియాజ్


మిగతా 8లో

## పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యం

**- సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**- పాఠశాల ఆకస్మిక తనిఖీ**

**-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పరిశీలించిన : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





మిగతా 5లో

# రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలి

సంగారెడ్డి, మేజర్ న్యూస్ : రాజకీయంగా, ఆర్థికంగా, ఉద్యోగ అవకాశాలలో ముదిరాజ్ లు చాల ఎనుకబడి ఉన్నారని తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి జహీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు బోయిని రవి ముదిరాజ్ అన్నారు. రాష్ట్ర కమిటి పిలుపు మేరకు సోమవారం హైదరాబాద్ లోని ప్రెస్ క్లబ్, గాంధీ భవన్ జరిగిన ముదిరాజ్ బిడ్డల ఆకలి, బాదలు మీడియా ద్వారా వివరించామని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామిలను అమలు చేసి ఆదుకోవాలని కొరారు. ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో ముదిరాజ్ బిడ్డల సమస్యలు పరిష్కారిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే పరిష్కారం చేస్తూ, నీలం మధు ముదిరాజ్ కు ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరుతున్నామని పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముదిరాజ్ బిడ్డలకు ఇచ్చిన హామీలను త్వరలోనే అమలు చేస్తుందని జహీరాబాద్ డివిజన్ తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి అధ్యక్షుడు బోయిని రవి ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లాకు (పండుగ సాయన్న) పేరు పెట్టాలని, బిసి (డి) నుండి బిసి (ఎ)లోకి చేర్చాలని



రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 60లక్షల జనాభా కలిగిన ముదిరాజ్ లకు ఒక మంత్రి పదవి మాత్రమే ఇచ్చారని, సుమారు మూడు మంత్రి పదవులు, 5కార్పోరేషన్ పదవులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్ లకు ఆవకాశం కల్పించాలని వివరించారు.

# విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేత :కొండాపూర్ తాహసిల్దార్ అశోక్

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు క్రమశిక్షణతో చదవి,ఉన్నత స్థాయికి ఎదగాలని కొండాపూర్ మండల తహసిల్దార్ అశోక్ మంగళవారం



కొండాపూర్ మండల కేంద్రం లోని గంగారం ప్రభుత్వం ప్రాథమిక




పాఠశాలలో తమ సొంత నిధులతో నోట్ బుక్స్(80)లను అందజేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయలు వేంకయ్య,అనిల్,రాఘవేంద్ర రామకృష్ణ,గ్రామస్తులు రాంచందర్,సద్దాం,ప్రవీణ్, చంద్రం,ఆంజనేయులు, విద్యార్థులు ఉన్నారు.

# అత్యుత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులను సన్మానించిన శ్రీ బాలాజీ ఫౌండేషన్ చైర్మన్ బలరాం

రామచంద్రపురం మేజర్ న్యూస్ రామచంద్రపురం పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీ బాలాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత ఏడాది పదవ తరగతి పరీక్షల్లో అత్యున్నత మార్కులు సాధించినటువంటి విద్యార్థులను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ బాలాజీ ఫౌండేషన్ చైర్మన్ బలరాం గారు మాట్లాడుతూ పదవ తరగతిలో ప్రవేట్ స్కూల్ లకి దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మంచి ఫలితాలను రావడం శుభ పరిమాణం అని,ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ప్రతిభ కలిగి ఎక్కువ అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని అందువల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు బాగా చదువుకొని వారి తల్లిదండ్రులకు మరియు





మన రామచంద్రపురం పట్టణానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారు మాట్లాడటం జరిగింది. విద్యార్థి దశలోనే ఎక్కువగా కష్టపడి చదివితే మీ భవిష్యత్తులో ఎంతో ఉన్నత స్థాయి కి చేరుకుంటారు అని అన్నారు. పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులు.

గోపిక శ్రీ (560), భావన కృతి(554),తమన్నా నిషాద్(530),అక్షయ (523),శ్వేత (523), లను ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ సౌభాగ్య గారు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# వైభవంగా శ్రీ రుక్మిణీవిఠలేశ్వర కళ్యాణ మహోత్సవం హాజరైన జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : పెద్దశంకరంపేటలోని శ్రీ రుక్మిణీవిఠలేశ్వర కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆషాఢశుద్ధ ఏకాదశిని పురస్కరించుకొని ఆలయంలో గత మూడు రోజులుగా ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం ఆలయ ఆవరణలో శ్రీరుక్మిణీవిఠలేశ్వర కళ్యాణోత్సవాన్ని వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి లు హాజరయ్యారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరితో స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ అధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

# ఎమ్ పి పి ఎస్ చెర్ల గోపులారంకు వితరణ




కొండాపూర్ మండలం లోని ఎమ్ పి పి ఎస్ చెర్ల గోపులారం కు మల్కాపూర్ గ్రామానికి చెందిన కె. రాజు అనే ప్రైవేట్ ఉద్యోగి విద్యార్థులకు రెండు నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్, స్కేల్స్, ఎరైజర్స్ మొ॥ వితరణ చేశారు. ఎమ్ పి పి ఎస్ చెర్ల గోపులారం లో పని చేస్తున్న ఉపాధ్యాయులు శ్రీ పి .ప్రదీప్ కుమార్ గారు 30 మంది విద్యార్థులకు ప్లేట్స్ ను వితరణ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్ ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయునితోపాటు మల్కాపూర్ గ్రామానికి చెందిన ప్రైవేటు ఉద్యోగి రాజు విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స ప్లేట్లు పంపిణీ చేయడం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించడం .ఆనందం వ్యక్తం చేశారు.

# మహిళా అభ్యున్నతికి ప్రభుత్వం కృషి



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఐకెపి ఏపియం గోపాల్ అన్నారు. మంగళవారం స్థానిక స్త్రీశక్తి భవన్లో మహిళా శక్తి పాలసీపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. మహిళలను కోటీశ్వరులను చేసే ప్రయత్నంలో భాగంగా బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాలతో పాటు వ్యాపార, వాణిజ్య రుణాలను అందిస్తుందన్నారు. ఈ అవకాశాలను మహిళలు వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా ప్రతీ మహిళ సభ్యురాలు అక్షరాస్యతపై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జోడు మాధవి, కార్యదర్శి పద్మ, సీసీలు నిరంజన్, యోహాన్. బాపురావు తదితరులున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని కమ్యూనిటీ మోబలైజేషన్ ఎ అధికారి రాజు అన్నారు. మంగళవారం పెద్దశంకరంపేటలోని బాలికల ఉన్నత పాఠశాలలో పేరెంట్, టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రత్యేక నిధులు కెటాయిస్తుందని, ఉచితంగా విద్య, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం అందిస్తుందని, తల్లిదండ్రులు తప్పకుండా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశం, హెచ్ఎంలు సత్యకుమార్, మారుతి, కుమార్ తదితరులున్నారు.

# మైనార్టీ గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

## విద్యా బోధన, వసతి ,పరిశుభ్రత, ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి...

## పి . ప్రావీణ్య,జిల్లా కలెక్టర్





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...సంగారెడ్డి జిల్లా, కంది మండలంలోని మైనార్టీ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థుల వసతులు, ఆహార నాణ్యత, పరిశుభ్రత , విద్య బోధన వంటి ముఖ్య అంశాలపై సమగ్రంగా పరిశీలించారు. . ముందుగా కలెక్టర్ హాస్టల్ గదులనుపరిశీలించారు.మెనూ బోర్డు ప్రదర్శనను తిలకించారు . అనంతరం కిచెన్ షెడ్, డైనింగ్ హాల్ను పరిశీలించారు .ఆ సమయంలో వసతి గృహంలో భోజనం చేస్తున్న విద్యార్థుల వద్దకు వెళ్లి ముచ్చటించారు. డైనింగ్ టేబుల్ వద్ద భోజనం చేస్తున్న విద్యార్థులను ఆప్యాయంగా పలకరించిన కలెక్టర్ ఆహారం రుచి ఎలా ఉంది? సమయానికి భోజనం అందుతుందా? మేను ప్రకారం భోజనం అందిస్తున్నారా వంటి ప్రశ్నలు అడిగి వారి అభిప్రాయాలుతెలుసుకున్నారు.తర్వాత తరగతి



గదులను కలెక్టర్ పరిశీలించారు. అందరికీ పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు అందాయా అని అడిగి తెలుసుకున్నారు. గురుకుల పాఠశాలల్లో ఎదుర్కొంటున్న సమస్యలు అవసరాలపై కూడా వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .... విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేందుకు అవసరమైన బోధన ఉపకరణాలను ఉపయోగించి విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆరోగ్యపరంగా విద్యార్థులపై తగిన శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.గురుకుల ప్రాంగణం శుభ్రంగా ఉండేలా చూడాలని ,వైద్య సదు- పాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న వసతులను విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందేలా చూడడం అధికారుల బాధ్యత అని అన్నారు. గురుకులాల లక్ష్యం సామాన్యుల పిల్లలకు ఉత్తమ విద్యను అందించడమేనని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా మైనార్టీసంక్షేమ అధికారి దేవుజ , గురుకుల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు, అధికారులు ఉన్నారు.

# కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని కలిసిన చేర్యాల రోడ్డు వెడల్పు బాధితులు.



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల : చేర్యాల పట్టణంలో జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా అదనంగా 5 ఫీట్ల డ్రైనేజీ నిర్మాణం కోసం పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న అనేక కట్టడాలను కూల్చేస్తున్న సమయంలో చేస్తున్న పనులను నిలిపివేయాలని మంగళవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని కరీంనగర్ లోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బాధితులు బండి సంజయ్ కి చేర్యాల పట్టణంలోని పరిస్థితులను వివరిస్తూ గతంలో చేర్యాల పట్టణంలో రోడ్డు మధ్యలో నుండి ఇరువైపులా 45 ఫీట్ల చొప్పున మార్కింగ్ చేసి రోడ్డు నిర్మాణంతోపాటు డ్రైనేజీ నిర్మాణాన్ని చేపట్టడంతో ఎంతో విలువైన షాపులు, ఇండ్లు పార్కింగ్ స్థలం సైతం సర్వస్వం కోల్పోయినా ఏలాంటి పరిహారం తీసుకోకుండా ఆర్అండ్ బీ, మున్సిపల్ అధికారులకు ఇంటి యజమానులుగా అన్ని విధాల సహకరించామన్నారు. సంవత్సరం క్రితమే డ్రైనేజీ నిర్మించి మిషన్ భగీరథ పైపులైన్, టెలిఫోన్ వైరింగ్ తో పాటు విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేశారు. రోడ్డు పనులు పూర్తయ్యాయని భావించి రోడ్డు వెడల్పులో తొలగించగా మిగిలిన అసంపూర్తి నిర్మాణలను ఎంతో కష్టపడి ఫైనాన్స్, అప్పులు తీసుకొచ్చి పునర్నిమించుకొని ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న క్రమంలో మళ్ళీ ఇప్పుడు మరో ఐదు ఫీట్లను రోడ్డు వెడల్పుగా పెంచాలని ప్రతిపాదనతో మున్సిపల్ అధికారులు రోడ్డుకి ఇరువైపులా ఉన్న ఇండ్లపై, షాపులపై విరుచుకుపడుతుండడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని బండి సంజయ్ కి తెలపడంతో ఈ విషయంపై వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కి ఆదేశాలు జారీ చేస్తానని చెప్పినట్లు తెలిపారు. వెంటనే బాధితులు జిల్లా కలెక్టర్ ఆఫీస్ కి వెళ్లి జిల్లా పరిపాలన అధికారి అబ్దుల్ రహమాన్ కి మరో వినతి పత్రం ఇచ్చి ఈ విషయంపై త్వరితగతంగా నిర్ణయం తీసుకోవాలని బాధితులు కోరడంతో స్పందించిన ఏవో ఈ విషయాన్ని వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, ఇంటి యజమానుల సంఘం నాయకుడు అయిత సంపత్, కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు శేరి బాలనారాయణ, తాళ్లపల్లి శ్రీనివాస్, పెద్ది అంజయ్య, బీర్కూరి నాగభూషణం, తెరాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



మద్దూర్/మేజర్ న్యూస్ : ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ఎంపీ ఓ గద్ద వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం డ్రై డే కార్యక్రమంలో భాగంగా మద్దూరు మండల కేంద్రంలో నిర్వహించిన డ్రైడే కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి సమీపంలో ఉన్న తొట్టిలలో పాత గోళాలు ఇతర పాత్రలలో నీరు నిలవకుండా చూసుకోవాలని అన్నారు. పాడైన పాత్రలలో దోమలు నిలిచి ఆ దోమ కాటు వలన ప్రజలు అనారోగ్యాల బారిన పడే అవకాశాలు ఉంటాయని ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు యాకమ్మ, దుర్గ లత, మౌనిక, ఆశా కార్యకర్తలు మంజుల, ఎల్లమ్మ, శోభ, సీఏ లు మమత, తబాసమ్, వివో అధ్యక్షురాలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

### : రాష్ట్రస్థాయిలో 8 నుంచి 18 వరకు మహిళా శక్తి సంబరాలు



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండల మహిళా సమైక్య అందు మహిళా శక్తి సంబరాలు రాష్ట్రస్థాయిలో ఏడవ తేదీ నుంచి 18వ తేదీ వరకు నిర్ణయించారు. సోమవారం జిల్లాస్థాయిలో ఈ ఈ సంబరాలు జరుపుకోవడం జరిపారు, మంగళవారం మండల స్థాయిలో మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో భాగంగా మహిళలు ప్రగతి గత సంవత్సరం 2024 - 25 మరియు ఈ సంవత్సరం 2025 26 యొక్క ప్రణాళిక అన్ని తయారు చేసుకోవడం జరిగిందని వివరించారు, మహిళా సంఘాలలో ఎలాంటి కార్యక్రమాలు చేపడుతున్న ఏమేమి చేస్తున్నాము ఆ మహిళలకు ఆర్థికంగా సామాజికంగా ఎలా ముందుకు తీసుకు వెళుతున్నాము అనే అంశాలను చర్చించడం జరిపారు, బుధవారం గ్రామస్థాయిలో సంబరాలు జరుపుకోవడం ఉంటుంది. పూర్తిగా రాష్ట్రంలోని ప్రతి గ్రామ సంఘంలో ఈ మహిళా శక్తి సంబరాలకు మండల సమైక్య కార్యవర్గం మరియు మండల సమీక సిబ్బంది, సి సిలు,ఏ.పి.యం, ఆర్ యం స్త్రీనిధి గంగారం స్పెషల్ రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

### డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి





నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండల పరిధిలోని వాసర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని వారి గోస తీర్చడానికి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని ఉద్దేశంలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనీ ప్రతి ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గనీకీ 3500 ఇండ్లను మంజూరు చేసిందని ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 మంజుల అవుతాయని పేర్కొన్నారు ఇల్లు రాలేదని ఎవరు అందులో చెందాల్సిన అవసరం లేదని విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని తెలియజేశారు మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన పూర్తి చేసుకోవాలన్నారు నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తా%శీ% అని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పంచాయతీ సెక్రటరీ మారుతీ మాజీ సర్పంచులు యాదవ్ రెడ్డి నర్సా రెడ్డి నాయకులు బల్ రెడ్డి వెంకట్ రెడ్డి జైవంత్ శంకర్ అంతు పటేల్ గంగాధర్ మాస్టర్ సుభాష్ రావ్ ఎసప్ప పిఎసిఎస్ డైరెక్టర్ హన్మంత్ రావ్ బాబు విఠల్ రెడ్డి దివాకర్ రెడ్డి మాణిక్ సంగ్రామ్ అఫ్రోజ్ బస్వారాజ్ స్వామి గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామాల పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

# చిరు వ్యాపారులకు, ఇంటి యజమానులకు అండగా ఉంటా

✦ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ✦ రోడ్డు విస్తరణ పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేయొద్దు
✦ డీఈ రాజారాం ను ఆదేశించిన ఎమ్మెల్యే పల్లా



చేర్యాల : చేర్యాల పట్టణంలో నేషనల్ హైవే రోడ్డు వెడల్పులో రోడ్డు నిర్మాణం చేపట్టి సంవత్సరం గడిచిన తర్వాత ఇటీవల కాలంలో అదనంగా 5 పీట్ల స్థలం వదిలిపెట్టాలని మార్కింగ్ చేసి ఇంటి యజమానులను భయభ్రాంతుల గురిచేస్తున్న నేషనల్ హైవే అధికారులు, మున్సిపల్ అధికారుల తీరుపై గత రెండు రోజులుగా ఆందోళన నిర్వహిస్తున్న క్రమంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి మంగళవారం సిపిఐ నాయకులు చేర్యాల పట్టణంలో నెలకొన్న రోడ్డు సమస్యలపై వినతి పత్రం సమర్పించి వివరించడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జాతీయ రహదారి ఎన్. హెచ్ డీఈ రాజారామ్ తో చరవాణిలో మాట్లాడారు. ఎంతో కష్టపడి ఇబ్బందులతో ఇండ్లు నిర్మించుకున్నారని రోడ్డు వెడల్పులో ఇల్లు కోల్పోతున్న చిరు వ్యాపారులకు ఇంటి యజమానులకు సహకరించాలని, గత సంవత్సరం క్రితం 45 ఫీట్లు వదిలి పెట్టి నిర్మాణాలు చేపట్టారని వారిని ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదన్నారు. చిరు వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చి ప్రజలకు సహకరించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యేకు సిపిఐ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, ఆరుట్ల లింగం, చింతల రఘుమహారాజు లు ఉన్నారు.

## దివ్యాంగత మహానేత పేదల సంక్షేమ పెన్నిధి మాజీ సీఎం వైయస్ఆర్ 76వ జయంతి సందర్భంగా

### వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణాఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే సంజీవరెడ్డి స్వగృహంలో మంగళవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ప్రజల నేత డాక్టర్ వైయస్ రాజశేకర్ రెడ్డి గారి 76వ జయంతి పురస్కరించుకొని వారి జయంతి వేడుకల్లో పాల్గొన్న వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులార్పించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలంగాణ రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ ఛైర్మెన్ రియాజ్ డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేకర్ రెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటు పడ్డారని కొనియాడారు రాజకీయాల్లోకి అడుగు పెట్టినప్పటి నుండి కూడా ప్రజల శ్రేయ్యస్సు కోసమే పని చేసారని ఈ సందర్బంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలొ వారి వెంట మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మెన్ దారం శంకర్ సెట్, రమేష్ చౌహన్, మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి శంకర్ ముదిరాజు మాజీ సర్పంచ్ ఈశ్వరప్ప అశోక్ రావు సర్ధార్ నాయక్, శ్రీనివాస్ నాయక్, మారుతీ తదితరులు పాల్గొన్నారు

# పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యం

- సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - పాఠశాల ఆకస్మిక తనిఖీ
-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





రేగోడు మేజర్ న్యూస్: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం రేగోడు మండలం తాటిపల్లి, సిందోల్,లింగంపల్లి గ్రామాల్లో మెదక్ జిల్లా కలెక్టర్ పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు, గ్రామాల్లో పరిశుభ్రత పరిసరాలు పరిశీలించారు.కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.సంక్షేమ పథకాలు అందరికీ అదే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ సందర్శించి విద్యార్థుల శక్తి సామర్థ్యాలను బోధన విధానాలను పరిశీలించారు. పాఠశాలలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధన చేసి విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణులు అయ్యే విధంగా



కృషి చేయాలని తెలిపారు. ప్రజలు వ్యక్తిగత శారీరక పరిశుభ్రత తో పాటు చుట్టుపక్కల పరిశుభ్రతను పాటించాలని, చిన్నచిన్న నీటి గుంతలు, పాడైపోయిన టైర్లు, కూలర్లు, పనికిరాని వస్తువులలో నీళ్లు నిలిచి దోమల లార్వా జమ కావడంతో దోమలు పెరిగి మలేరియా, డెంగ్యూ ,చికెన్ గున్యా, వంటి విష జ్వరాలు వస్తాయని పరిశుభ్రత తోనే ఆరోగ్యమని కలెక్టర్ ప్రజలకు అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు వచ్చినవారు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రథమ చికిత్స చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దత్తారెడ్డి, గిర్ధవార్ ఫెరోజ్, హౌసింగ్ ఏఈ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ రఘునందన్ రావు కలిసిన బిజెపి నాయకులు

రామాయంపేట మేజర్ న్యూస్ : తెలంగాణ ఫైర్ బ్రాండ్ మెదక్ ఎంపీ శ్రీ మాధవనేని రఘునందన్ రావు, కు కాలుకు శాస్త్ర చికిత్స జరిగినందున మంగళవారం నిజాంపేట మండల బిజెపి నాయకులు మంగళవారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి ఆయన యోగక్షేమాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సుభాష్, చంద్ర గౌడ్, వెలుముల సిద్ధ రాములు,పెట్రోల్ పంపు బాలరాజ్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు తీగల శ్రీనివాస్ గౌడ్, టెలికం బోర్డు మెంబర్ ఆకుల రమేష్,పట్టణ అధ్యక్షుడు అవినాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## నగరం లో ఆరోగ్య ఉప కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నగరం గ్రామంలో మంగళవారం వర్షాకాలం నేపథ్యంలో చల్మెడ ఆరోగ్య ఉప కేంద్రం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో గ్రామంలోని ప్రజలకు జ్వరము,బీపీ, షుగర్, మోకాళ్ల నొప్పులు తదితర వాటికి పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్,ఏఎన్ఎం నిర్మల, ఎంఎల్ హెచ్ పి సౌజన్య,ఆశ వర్కర్ స్వప్న,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక మొహర్రం



రాయికోడ్ మండల కేంద్ర పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో కులమతాలకు అతీతంగా మొహర్రం పండగను అంగరంగ వైభవంగా జరిగింది.కులమతాలు భేదాభిప్రాయాలు లేకుండా కలిసిమెలిసి అలై, బలై ఆటపాటలతో మొహర్రం ఉత్సవన్ని ప్రతి ఇంట సందడి,సందడి నెలకొంది.గ్రామంలోని భక్తులు తండోపతండాలుగా పాల్గొని అల్లా ఆశీస్సులు తీసుకొన్నారు. భక్తిశ్రద్ధలతో మొహరం పండుగను ఘనంగా జరుపుకున్నారు మొహరం పండుగ సందర్భంగా మామిడిపల్లి గ్రామ ప్రజలకు మాజీ సర్పంచ్ హమీద్ పాషా మొహరం పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నిబంధనలతో ప్రమాదాల నివారణ..
## -ఎస్సై బోయిని సౌజన్య




బెజ్జంకి,మేజర్ న్యూస్: అతివేగం,అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్లే ప్రమాదాలు సంభవిస్తున్నాయని ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే వాటిని నివారించవచ్చని ఎస్సై బోయిని సౌజన్య పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు,ప్రయాణికుల భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని,ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దని డ్రైవర్లకు సూచించారు.ఆటోలకు రిజిస్ట్రేషన్,ఇన్సూరెన్స్ పత్రాలతో పాటు ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు.అంతకు ముందు పోలీస్ స్టేషన్ ఆవరణంలో సిబ్బందితో కలిసి పరిసరాలను పరిశుభ్రతకై గడ్డి మొక్కలను తొలగించి మొక్కలు నాటారు.వర్షాకాల దృష్ట్యా ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఏఎస్ఐ శంకర్ రావు,పోలీసులు కనకయ్య,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించిన మోహన్ నాయక్

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రానికి చెందిన కొండేరి బాల్ చందర్(48) ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించడం జరిగింది. అలాగే కల్వకుంట గ్రామానికి చెందిన గుర్రం మల్లేశం(40) గుండెపోటుతో మరణించగా మంగళవారం ఇరువురు కుటుంబాలను డాక్టర్ మోహన్ నాయక్ పరామర్శించి ఒక్కొక్కరికి 5వేల చొప్పున 10 వేలరూపాయల ఆర్థిక సాయంతో పాటు 25 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వై.వెంకటేశం, ప్రభాకర్,గందేలింగమూర్తి,మావురంలక్ష్మణ్, రాజు నాయక్, బాబు నాయక్,రతన్ సింగ్,రాజేశ్వర్,రెడ్డి శ్రీనివాస్ గౌడ్, మహేందర్ రెడ్డి,సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు యూనిఫాం షూ పంపిణీ



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని బచ్చురాజు పల్లి గ్రామంలోని ఎంపియుపి పిఎస్ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు గ్రామానికి చెందిన శ్రీనివాస్, ఆయన సొంత డబ్బులతో యూనిఫాం,షూస్, అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో విద్యాబుద్ధులు నేర్చుకున్న పాఠశాలకు తన వంతు సహాయ సహకారాలు అందించాలనే ఉద్దేశంతో విద్యార్థులకు యూనిఫాం, షూస్, అందించామన్నారు. విద్యార్థులు మంచి విద్యను పొందాలని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మాధురి దేవి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణా గౌడ్,రాజు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# జోగిపేటలో ఘనంగా వైఎస్సార్ జన్మదిన వేడుకలు

అందోల్ మేజర్ న్యూస్: జోగిపేట పట్టణంలో వైఎస్సార్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రములో రెండుసార్లు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డిదే నని అన్నారు. అందోలు నియోజకవర్గ రైతులకు సింగూర్ ప్రాజెక్టు ద్వారా సాగు నీరు అందించేందుకు అవసరమైన కాలువల నిర్మాణానికి అవసరమైన రూ.99.89 కోట్ల రూపాయలు మంజూరు చేసారని గుర్తు చేశారు. మంత్రి దామోదర్ రాజనరసింహా నేతృత్వంలో నిర్వహించిన నిరహార దీక్షలను వైఎస్ రాజశేకర్ రెడ్డి ప్రారంభించిన విషయం తెలిసిందే అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ సభ్యులు చిట్యాల మధు , తుడుం యాదయ్య, ఖాలేదు, మాజీ కో ఆప్షన్ సభ్యులు గోహెర్ అలీ,మాజీ కౌన్సిలర్ లక్ష్మణ్, చందర్, నాయకులు భాస్కర్, రాజశేకర్, అబ్బాస్ అలీ, అనీల్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# విద్యార్థి దశను వృథా చేయొద్దు..

## -ఏఎస్ఐ శంకర్ రావు

### -చట్టాలపై షీ టీమ్ బృందంచే విద్యార్థులకు అవగాహన





బెజ్జంకి,మేజర్ న్యూస్: విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని,సమయాన్ని వృధా చేసుకోవద్దని ఏఎస్ఐ శంకర్ రావు పిలుపునిచ్చారు.మంగళవారం మండల పరిధిలోని గుండారం గ్రామం ప్రభుత్వోన్నత పాఠశాల విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాలు,షీ టీమ్ విధులు,ర్యాగింగ్,సైబర్ మోసాలు,నూతన చట్టాలపై సిద్దిపేట షీ టీమ్ బృందం సభ్యులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల రక్షణ కోసం అనేక చట్టాలను అమలు చేస్తుందన్నారు.ఇబ్బందులు ఎదురైతే 100కు కాల్ చేసి సహాయం పొందాలన్నారు.అలాగే షీ టీమ్ నంబర్ 8712667434 కి సమాచారం అందించాలని సూచించారు.షీటీమ్ బృందం కిషన్,బెజ్జంకి హెడ్ కానిస్టేబుల్ మహమ్మద్ భాగ్,పోలీస్ సిబ్బంది మమత,శిరీష,ప్రవీణ్ లక్ష్మినారాయణ,ప్రధానోపాధ్యాయురాలు నాగవేణి,ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళ శక్తి సంబరాలు నిర్వహణకై

## కార్యాచరణ పై అవగాహన కార్యక్రమం



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలను ఉన్నత స్థాయిలో ఉంచుతూ అతి తక్కువ వడ్డీతో బ్యాంకు ఋణాలు అందిస్తూ వారి అభివృద్ధికి తోడ్పాటుకు కృషి చేస్తున్న సందర్భంగా బుధవారం నుండి నిర్వహించబోయే ఇందిరా మహిళ శక్తి సంబరాల నిర్వహణ, కార్యాచరణ పై రాయికోడ్ మండల కేంద్రమైన రాయికోడ్ లో ఐకేపీ భవనంలో మంగళవారం నాడు సీసీ లకు, మండల సమైఖ్య సభ్యులకు,డ్వాక్రా సంఘాల లీడర్లకు వివోఏలకు తదితరులకు డీపీఎం రమేష్ బాబు అవగాహన కల్పించడం జరిగింది, ఈ సందర్భంగా డీపీఎం రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతిఒక్క గ్రామంలోని మహిళలందరిని డ్వాక్రా సంఘంలో చేరితే కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించి సంఘంలో చేర్పించాలని సూచిస్తూ,ఇంతకుముందు డ్వాక్రా సంఘం లో ఉండి ఇప్పుడు లేని వారిని మళ్ళీ చేరేలా సీసీలు,గ్రూప్ లీడర్లు,వివోఏలు కృషి చేయాలని తెలిపారు,అలాగే గ్రూప్ సభ్యులు ఎవ్వరు కూడా ఎక్కడైనా వేలిముద్ర వేయకుండా,సంతకం పెట్టేలా చదువు చెప్పేలా అలాగే పదవ తరగతి అంతకు తక్కువ చదివిన వారిఉన్నత చదువుల కొరకు ప్రభుత్వం కృషి చేస్తుందని, అలాగే మహిళలను ఆర్థికంగా ఎదిగేందుకు అతితక్కువ వడ్డీ తో ఋణాలు అందించడం, వ్యవసాయ ఆధారిత జీవనోపాధి ద్వారా పౌల్ట్రీ మదర్ యూనిట్, డైరీ పార్లర్ లు,ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్,మినీ గోదాములు, వ్యవసాయేతర ఉపాధి ద్వారా టైలరింగ్,ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మైక్రో ఎంటర్ ప్రాసెస్,ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్, పెట్రోల్ బంక్ లు,ఇందిరా మహిళ శక్తి బజార్ తదితర పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి కి ఎంతో దోహదం చేస్తుంది కావున రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం అందరూ కూడా ప్రతిగ్రామంలో ఇందిరా మహిళ శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో డీపీఎం రమేష్ బాబు,ఏపీఎం నర్సింలు, సీసీ లు యాదప్ప, నర్సింలు, హన్మంత్ రెడ్డి, మండల సమైక్య అధ్యక్షురాలు అంబికా,కార్యదర్శి వీరమణి,డ్వాక్రా సంఘాల లీడర్లు, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# పవర్ ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటుతో విద్యుత్ సమస్య పరిష్కారం



మద్దూర్/మేజర్ న్యూస్ : పవర్ ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటుతో విద్యుత్ సమస్య పరిష్కారాన్ని అధిగమించేందుకు పవర్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నట్లు సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ ఎన్ పి డి సి ఎల్ రూరల్ సీఈ బాలస్వామి తెలిపారు. మద్దూర్ మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్లలో మంగళవారం 3.15 ఎంవి ఏ, బైరాన్ పల్లి విద్యుత్ సబ్ స్టేషన్లో 5 ఎం వి ఏ సామర్థ్యం గల పవర్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయగా సీఈ బాలస్వామి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ను అందించేందుకు ఎస్ పి డి సి ఎల్ కంపెనీ ప్రయత్నిస్తున్నట్లు వారు తెలిపారు. పవర్ ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటుతో లో వోల్టేజ్ సమస్య తీరుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ఈ సిద్దిపేట ఆపరేషన్ చంద్రమోహన్, హుస్నాబాద్ డి ఈ కృష్ణయ్య, డి ఈ ఎం ఆర్ డి పాండరి, ఏడిఈ ఆపరేషన్ చేర్యాల వెంకట్ గౌడ్, దూల్మిట్ట మద్దూర్ మండలాల ఏ కూడెల్లి రాజు, మాజీ సర్పంచులు ఎంపిటిసిలు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల చేయూత



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రంలో ని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2004-2025 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధి కోసం మంగళవారం తమ వంతుగా 36100 రూపాయల ఆర్థిక సాయం అందజేసి చేయూతగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకొని ఉన్నత స్థాయిలో ఉండి పాఠశాల అభివృద్ధికి తమ వంతుగా ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతుగా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని వారు అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ శర్మకు ఆర్థిక సాయం అందజేశారు. పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సాయం అందజేసిన పూర్వ విద్యార్థులను గ్రామస్తులు ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పూర్వ విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ సిరూర్ గ్రామంలో లో పీర్ల పండుగ సందర్భంగా ఆట పాటలు నేర్పిన గురువు మణేయ్య గారికి మరియు డాప్పులు వాయించిన కళాకారులకు శివ ముదిరాజ్ మరియు వారితో పాటు ప్రవీణ్ మోహన్ మాణిక్యం తదితరులు పాల్గొన్నారు



# ఆయిల్ ఫామ్ పంట సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లోని రైత-వేదిక లో మంగళవారం నాడు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్

పంట సాగుపై ఉద్యాన అధికారి కె.మౌనిక రెడ్డి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కె.మౌనిక రెడ్డి మాట్లాడుతూ... ఆయిల్ ఫామ్ పంట సాగుచేసిన వారికి 90శాతం రాయితీ పై ఆయిల్ ఫామ్ మొక్కలు మరియు డ్రిప్ పరికరాలు అందిస్తూ, మొదటి నాలుగు సంవత్సరాలు పంట నిర్వహణకు గాను అంతర్ పంటలకు ఎకరానికి 4200 రూపాయలు రాయితీ అందిస్తున్నారు,అలాగే దళారీ వ్యవస్థ లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరకే గోద్రెజ్ ఆగ్రోవేట్ సంస్థ రైతుల నుండి ఆయిల్ ఫామ్ పంటను కొనుగోలు చేస్తుందని వివరించారు, ప్రస్తుతం రాయికోడ్ మండలంలో 88 ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంటను సాగు చేస్తున్నారని, పంట మార్పిడి లో భాగంగా ఆయిల్ ఫామ్ పంటను సాగు చేస్తూ అధిక లాభాలను పొందాలని రైతులకు సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి కె మౌనిక రెడ్డి,ఏఈఓ నిఖిలేష్, రమేష్, ప్రవీణ్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద వారి సొంతింటి కలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం మండల మాజీ యూత్ అధ్యక్షుడు ఏ ప్రభాకర్

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలో సింగీతం గ్రామంలో సోమవారం నాడు ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించడం జరింగింది,ఈ సందర్భంగా రాయికోడ్ మండల తాజా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్ మాట్లాడుతూ నిరుపేద వారి సొంతింటి కలను నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పం తో ఉందన్నారు, ఈయొక్క కార్యక్రమంలో సింగీతం గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్,యువ నాయకులు రాజు కురుమ మొహమ్మద్ రఫిక్ మియా,రాయికోడ్ శ్రీ వీరబద్రేశ్వర టెంపుల్ డైరెక్టర్ కృష్ణవేణి - వీరేశం,సోషల్ మీడియా కోఆర్డినేటర్ మోహన్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యాసంస్థల అభివృద్ధికి కృషి చేస్తా

## : రాజనర్సింహ ఫౌండేషన్ చైర్మన్ త్రిషలా



అందోల్ మేజర్ న్యూస్: అందోల్ నియోజక వర్గంలోని విద్యాసంస్థల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని రాజనర్సింహ ఫౌండేషన్ చైర్మన్ త్రిషలా

అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట పట్టణంలోని మహిళా పాలిటెక్నిక్ కళాశాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా పాలిటెక్నిక్ విద్యార్థినులతో కలిసి కాలేజీ ప్రాంగణాన్ని సందర్శించారు.

విద్యార్థినీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తెలుసుకున్నారు. పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని

భరోసా ఇచ్చారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో మహిళా పాలిటెక్నిక్ కళాశాలను మోడల్ కాలేజీ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని,

ఆందోల్ నియోజకవర్గం లో విద్య, వైద్య రంగాల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తుందని, విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె విద్యార్థినీలకు సూచించారు.

# నాగ్వార్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ మండలంలో నాగ్వర్ గ్రామాలలో

సోమవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి టెంకాయ కొట్టి ఇల్లు నిర్మాణానికి భూమి పూజ వేయడం జరిగిందది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వేగవంతంగా తమ నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని వారు సూచించారు ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ విట్టల్ ఇందిరమ్మ కమిటీ నెంబర్ అనిల్ కుమార్ శ్రీనివాస్ ఉప సర్పంచ్ రాజు కుమార్ నాయకులు పాండు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## సిరూర్ గ్రామంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా మొహరం వేడుకలు

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని సిరూర్ గ్రామం తోపాటు వివిధ గ్రామాలలో మొహరం పండుగ భక్తిశ్రద్ధలతో ఘనంగా మొహరం పండుగ నిర్వహించారు మండలంలోని సిరూర్ గ్రామంలో ప్రత్యేకంగా మొహరం పండుగ సందర్భంగా మజీనా ఆట నేర్పించిన గురువులు అయినా మాణేయ్య కు మరియు డప్పు బృంధం కళాకారులు సంజీవులు కు సన్మానించిన యువకులు రాయికోడ్ మండల పరిధిలోని సిరూర్ గ్రామంలో పీర్ల పండుగ సందర్భంగా గత 15 రోజుల నుండి చిన్న పిల్లలకు ఈ సంవత్సరం ఉచితంగా మజీనా నేర్పించి మైబుసుభాన్ దర్గా వద్ద పీర్లను 5 రోజులు భక్తి శ్రద్ధలతో ఊరేగించి ఆదివారం నాడు మొహరం తుది రోజు కావడంతో ఆట నేర్పించిన పంతులుకు మరియు డప్పు వాయించిన డప్పు బృందానికి సన్మానించి ఆట పాటలతో అంగరంగ వైభవంగా పీర్ల పండగను ఘనంగా నిర్వహించుకున్నారు అలాగే ఆట నేర్పిన పంతులుకు శాలువాతో సన్మానించారు ఈయొక్క కార్యక్రమంలో యువ నాయకులు గ్రామ ప్రజలందరూ హాజరై ఘనంగా నిర్వహించారు అంతేకాకుండా సిరూర్ గ్రామంలో పీర్ల పండుగ సందర్భంగా మజీనా ఆట పాటలు నేర్పించిన గురువు గారైన మానేయ గారికి మరియు డప్పుల కళాకారులకు శివ రాజ్ ముదిరాజ్ మరియు ప్రవీణ్ మోహన్ మాణిక్యం ఆర్తోపాటు తదితరులు సన్మానించారు







రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ సిరూర్ గ్రామంలో లో పీర్ల పండుగ సందర్భంగా ఆట పాటలు నేర్పిన గురువు మణేయ్య గారికి మరియు డాప్పులు వాయించిన కళాకారులకు శివ ముదిరాజ్ మరియు వారితో పాటు ప్రవీణ్ మోహన్ మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## సీఎం నియోజకవర్గంలో రైతులకు ఒక న్యాయం...మాకు ఒక న్యాయమా

**- రైతుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి**

**- రైతుల ఆకలి అరుపులు వినిపించాలి**

**- రైతులకు రూ.70 లక్షలు 300 గజాల స్థలం కేటాయించాలి**

**- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**




గుమ్మడిదల మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల పరిధిలోని సర్వే నంబర్ 109 లో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలి, అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో రైతులకు ఎకరాకు 70 లక్షలు, 300 గజాల స్థలం ఇల్లు ఇస్తున్నారు, అదే విధంగా మాకు కూడా న్యాయం చేయాలి, అంటూ గుమ్మడిదల రైతులకు ఎందుకు న్యాయం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం రైతు సంఘాలను నాయకులు బాధితుల రైతులతో కలిసి తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఎట్టి పరిస్థితిలో రైతులకు న్యాయం జరిగే వరకు మా పోరాటం చేస్తామని హెచ్చరించారు.

70 లక్షల నష్టపరిహారం 300 గజాల స్థలం కేటాయించాలి, రైతులను భయపెట్టి సంతకాలు సేకరిస్తే ఊరుకోమని గ్రామస్తులమంతా ఏకతాటిపై ఉండి రాస్తారోకలు ధర్నాలు చేపట్టి కలెక్టరేట్ను ముట్టడిస్తామని, ఆయన ప్రస్తావించారు. సర్వే నంబర్ 109 అసలైన అర్హుల పేర్లు తొలగించి ఓ నాయకుడు తన పేరును ఎలా నమోదు చేయించుకున్నాడు, ప్రజలకు తెలియజేయాలి దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి విచారణ జరిపించాలని, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణారెడ్డి, మద్దుల బాల్రెడ్డి, దేవేందర్ రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి ,ఆంజనేయులు, సుధాకర్ రెడ్డి, జైపాల్ రెడ్డి ,నారాయణ యాదవ్, బీరప్ప, శ్రీకాంత్ గౌడ్ ,పెంటయ్య ,మహిళలు రైతులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల చే అవగాహన..



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ (కె)గ్రామంలో మంగళవారం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని గ్రామస్తులకు పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత గంజాయి డ్రగ్స్ కు బానిస కావద్దన్నారు. గ్రామంలో గ్రామస్తులందరూ పరిసరాల పరిశుభ్రత, పాటుపడాలన్నారు. బడిబాట కార్యక్రమంలో పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోకి పంపాలని ప్రయివేటు బడులకు పంపి అప్పుల పాలు కావద్దని ప్రభుత్వ సంక్షేమ పథకాలు వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు టీమ్ కోఆర్డినేటర్ శివొల్ల.కృష్ణ, ఆస.రామారావు,బిట్ల ఎల్లయ్య,కమ్మరినర్సయ్య, సిద్ధులు,తుమ్మల,ఎల్లయ్య, సందుర్ల శేఖర్,టెక్మాల్.విజయలక్ష్మి,మాధవి,బండారు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కోసం కావలసిన వసతులన్నీ ఏర్పాటు చేస్తా ఎమ్మెల్యే

## ◆ గ్రంథాలయ భవనము మొదటి అంతస్తు మరియు ప్రహరీ గోడ నిర్మాణ శంకుస్థాపన
## ◆ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి
## : రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ రియాజ్

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని తహసిల్దార్ గ్రౌండ్ ఆవరణలో గల గ్రంథాలయంలో నూతనంగా గ్రంథాలయ భవనము(మొదటి అంతస్తు)మరియు ప్రహరీ గోడ నిర్మాణం కొరకు 60లక్షల రూపాయలు మంజూరు అయిన సందర్భంగా మంగళవారం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కర్ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి రెడ్డి తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మెన్ రియాజ్అ నంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రతి మండల కేంద్రంలో గ్రంథాలయం ఏర్పాటు





చేస్తామని గ్రంథాలయం ఏర్పాటు చేయడమే కాకుండా గ్రంథాలయంలో ప్రతి ఒక్క పుస్తకాన్ని మరియు చదువుకోడానికి వచ్చిన విద్యార్థుల కోసం కావలసిన వసతులు అన్ని ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు త్వరలోనే నారాయణఖేడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 50 సంవత్సరాల వార్షికోత్సవాలలో భాగంగా నీట్ కోసం ప్రిపేర్ అయ్యే విద్యార్థుల కోసం ప్రత్యేక కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే అన్నారు తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ నియమితులైన మొదటి రోజే వారి నివాసానికి వెళ్లి మొదటగా మా నారాయణఖే నియోజకవర్గ ప్రాంతం వెనుకబడిన ప్రాంతమని మా నియోజకవర్గానికి గ్రంథాలయం ఉంది కానీ దానిలో విద్యార్థులు ఎక్కువ మొత్తంలో చదువుకోడానికి వస్తున్న సందర్భంగా



స్థలం అనుకూలంగా లేనందున మాకు దానిపై మొదటి అంతస్తును నిర్మించాలని వారిని అడగగానే మొట్టమొదటిగా తెలంగాణలో మన నారాయణఖేడ్ నియోజకవర్గానికి మంజూరు చేయడం జరిగిందని ఈ సందర్భంగా రియాజ్ కి నారాయణఖేడ్ నియోజకవర్గా ప్రజల తరపున మరియు విద్యార్థుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వారి వెంట సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వసుంధర, నియోజకవర్గనికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో నిందితున్ని అరెస్టు చేసిన చేర్యాల పోలీసులు
## 115 గ్రాముల గంజాయి స్వాధీనం

కొమురవెల్లి ఎస్ఐ రాజు, చేర్యాల ఎస్ఐ నవీన్ కేసు వివరాలు తెలియపరుస్తూ **నిందితుడి వివరాలు.** మహమ్మద్ సోహెల్ పాషా తండ్రి అఫ్జల్, వయస్సు 24 సంవత్సరములు, నివాసం పోతిరెడ్డిపల్లి, మండలం చేర్యాల.తేదీ 08-07-2025 నాడు ఉదయం పై నిందితుడు పోతిరెడ్డి పల్లి గ్రామ శివారు కాటికే బండ వద్ద గంజాయి విక్రయిస్తు తాగుతున్నాడని నమ్మదగిన సమాచారము రాగా సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు చేర్యాల పోలీసులు వెళ్లి రైడ్ చేసి పై నిందితున్ని పట్టుకొని విచారించగా హైదరాబాద్ దూల్పేట గుర్తుతెలియని వ్యక్తి నుండి కొనుగోలు చేసుకుని వచ్చినానని తెలుపగా అట్టి వ్యక్తి నుండి పై నిందితుడి వద్ద నుండి 115 గ్రాముల గంజాయి, మరియు నిందితుడి సెల్ ఫోన్ స్వాధీనం చేసుకుని పై నిందితులను అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్కు పంపించడం జరిగిందని కొమురవెల్లి ఎస్ఐ రాజు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కొము రవెల్లి ఎస్ఐ రాజు, చేర్యాల ఎస్ఐ నవీన్ మాట్లాడుతూ గ్రామాలలో మరియు హోటళ్లల్లో కళ్ళు డిపోల వద్ద ఇతర ప్రదేశాలలో ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లుగానే కలిగి ఉన్నారని సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లేదంటే డయల్ 100, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్




8712667100, సమాచారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు ఏం చేస్తున్నారో ఎక్కడికి వెళుతున్నారు వారి కదలికలపై ఒక కన్నేసి ఉంచాలని తెలిపారు. గ్రామాలలో మరే ఇతర ప్రదేశాలలోనైనా గంజాయి కలిగి ఉన్న మరియు విక్రయించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మద్దూర్ లో వన మహోత్సవ కార్యక్రమం



మద్దూరు/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈసి పరశురాములు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రామ్మోహన్ మాట్లాడుతూ వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా రైతు వేదిక పరిసరాలలో మొక్కలు నాటడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో మన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ మొక్కలు నాటించాలని సూచించారు. నాటిన మొక్కలకు సస్యరక్షణ అందిస్తూ మొక్కలను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏవో రామకృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తాజ్ మహమ్మద్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు షౌకత్ హలి, బూరుగు రాజు గౌడ్, కిషోర్, అంగన్వాడి టీచర్స్ యాకమ్మ, దుర్గ లత, మౌనిక, ఆశా కార్యకర్తలు మంజుల, యశోద, ఎల్లమ్మ, సి ఏ లు మమత, తబస్సుమ్, టి ఏ లు దేవేందర్, శ్రీనివాస్, ఉపాధి హామీ కూలీలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి
## - వన మహోత్సవంలో మొక్కలు నాటిన
## సీసీఆర్బీ ఎస్సై అపుర్వా రెడ్డి



సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని సిద్ధిపేట సీసీఆర్బీ ఎస్సై అపూర్వ రెడ్డి అన్నారు. మంగళవారం వనమహోత్సవం లో భాగంగా సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆమె సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం బదిలి పై వెళ్తున్న సందర్భంగా ఆమె ను రూరల్ స్టేషన్ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

## డీఈఓకు శుభాకాంక్షలు తెలిపిన పీఆర్ టీ యూ జిల్లా నాయకులు



అందోల్ మేజర్ న్యూస్: జిల్లా విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర్లు జన్మదినం సందర్భంగా జిల్లా పీఆర్ టీ యూ అధ్యక్షుడు ఆకుల మాణయ్య , కార్యదర్శి ప్రభు లు శాలువతో సత్కరించి , బొకేను అందజేసీ శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు వారు తెలిపారు. భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పలువురు ఉపాధ్యాయులు, సంఘ నాయకులు డీఈవో ను కలిసిన వారిలో ఉన్నారు.

# బిల్ కలెక్టర్ల సేవలు ప్రశంసనీయం

### బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి




జిన్నారం మేజర్ న్యూస్:గత 30 సంవత్సరాలుగా అంకితభావంతో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేస్తున్న బొల్లారం మున్సిపల్ బిల్ కలెక్టర్ల సేవలు ప్రశంసనీయమని మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపాలిటీలో బిల్ కలెక్టర్లుగా నారాయణ, మహబూబ్ అలీ ఉద్యోగ విరమణ సభలో మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి పాల్గొని వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం చంద్రారెడ్డి మాట్లాడుతూ... బిల్ కలెక్టర్లుగా అంకితభావంతో 30 ఏళ్లుగా సేవలు అందించడం గొప్ప విషయం అన్నారు. ప్రజలతో సత్సంబంధాలను కొనసాగిస్తూ సమస్యల పరిష్కారానికి వారు చేసిన కృషి ఎనలేనిది అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషన్, మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ, మేనేజర్ మల్లికార్జున స్వామి, ఆర్వో నర్సింలు, స్థానిక నాయకులు రమణయ్య, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.